విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
సోమవారం 13 అక్టోబరు 2025 8 పేజీలు

సంక్షోభంలో డిజైన్ ప్లేట్స్ పరిశ్రమ

- ☞ ఉపాధి కోల్పోయిన కార్మికులు
- ☞ జీవనోపాధి కోసం వలస బాట
- ☞ తిరిగి పూర్వ వైభవం వచ్చేనా ?

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం పలకల పరిశ్రమకు ఒకప్పుడు జాతీయంగా, అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉండేది. దీంతో ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఈ రంగాన్ని నమ్ముకుని దాదాపు 30 వేలకు మందికి పైగా పలకల గనులలోను వివిధ ఫ్యాక్టరీలలో పనిచేస్తూ జీవనం కొనసాగించే వారు. అయితే పలకల పరిశ్రమకు రాను రాను గడ్డు పరిస్థితి ఎదురైంది. పలకలకు డిమాండు తగ్గిపోవడంతో అనంతరం బిల్డింగ్ గోడలకు అతికించే పలక (డిజైన్ ప్లేట్స్‌గా) ఈ పరిశ్రమ రూపాంతరం చెందింది. ఈ పరిశ్రమ 1993 నుండి 2005 సంవత్సరం వరకు ఒక వెలుగు వెలిగింది. ఈ రంగాన్ని నమ్ముకుని ఇండస్ట్రియల్ ఎస్టేట్లో సుమారు 150 కి పైగా ఫ్యాక్టరీలు ఒక్కొక్క షిఫ్ట్‌కు 8 గంటల చొప్పున 3 సిఫ్టులు రోజుకు 24 గంటల పాటు నిరంతరాయంగా పనిచేస్తూ వచ్చాయి. అయితే గత రెండు దశాబ్దాల కాలంగా ఈ డిజైన్ స్లేట్స్ పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలోకి కూరకపోయింది. దీంతో ఈ రంగాన్ని నమ్ముకుని పని చేస్తూ

వచ్చిన వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోసం ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు వలస బాట పట్టడం జరిగింది. గతంలో మార్కాపురం ప్రాంతం నుండి డిజైన్ స్లేట్స్ అమెరికా, సింగపూర్, మలేషియా, ఇంగ్లాండ్, జపాన్, జర్మనీ తదితర దేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి అయ్యేవి. అయితే కాలనుగుణంగా అంతర్జాతీయంగా వచ్చిన మార్పులు, ముఖ్యంగా చైనాలో ఈ పలకల పరిశ్రమకు సంబంధించిన ముడిసరుకు పెద్ద ఎత్తున ఉత్పత్తి కావడం, దానికి తోడు మనకన్నా తక్కువ ధరకు చైనా అంతర్జాతీయ మార్కెట్లో సరుకు విక్రయించడంతో మన డిజైన్ స్లేట్స్‌కు డిమాండ్ తగ్గిపోయింది. దీనికి తోడు మన పరిశ్రమలకు విద్యుత్ చార్జీల మోత మరోవైపు వివిధ రకాల ట్యాక్స్‌లు, భారీగా ఖర్చులు పెరిగిపోవడం తదితర కారణాలతో నష్టాల బాట పట్టడంతో డిజైన్ స్లేట్స్ పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలోకి కూరకపో యింది. ఒకప్పుడు ఎస్టేట్లో 150కి పైగా ఫ్యాక్టరీలు వినియోగంలో ఉండగా నేడు కేవలం 10 ఫ్యాక్టరీలు మాత్రమే వినియోగంలో ఉన్నా యంటే ఈ పరిశ్రమ ఇటువంటి దుర్భర స్థితిలో ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ ప్రాంత కార్మికుల జీవన ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని డిజైన్ స్లేట్స్ పరిశ్రమకు పాలకవర్గం రాయితీలు కల్పించి ఎస్టేట్‌కు పూర్వ వైభవం వచ్చే విధం గా కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు.

మార్కాపురంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మార్కాపురంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, పత్తి పండించే ప్రాంతాల్లో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి క్వింటా రూ.10 వేల చొప్పున కొనుగోలు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని మొగుళ్ళపల్లి, రేగులపల్లి, వీరభద్రాపురం గ్రామాల్లో పర్యటించి పత్తి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం క్వింటా పత్తి ధర రూ? 7,710 రూపాయలుగా ప్రకటించింది. ఐతే కేంద్రం ప్రకటించిన మద్దతు ధర రైతాంగానికి ఏ మాత్రం గిట్టుబాటు మిగతా 2 లో ...

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

-డాక్టర్ ఎన్. తులసిరెడ్డి

2లో

వాడరేవు బీచ్‌లో ఐదుగురు గల్లంతు

- ⇨ ముగ్గురి మృతదేహాలు లభ్యం
- ⇨ ఇరువురి కోసం గాలింపు
- ⇨ ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - చీరాల, చీరాల రూరల్ : రాకాసి అలల తాకిడికి ఐదుగురు గల్లంతైన సంఘటన చీరాల వాడరేవు బీచ్‌లో చోటు చేసుకుంది. విహారయాత్రకు వచ్చిన అమరావతి విట్ యూనివర్సిటీలో చదువుతున్న విధ్యార్థులకు విషాదయాత్రగా మిగిలింది. గల్లంతైన ఐదుగురు విధ్యార్థుల్లో ముగ్గురి మృతదేహాలు లభ్యమైయ్యాయి. మరో ఇరువురి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు కాగా ఇరువురు చీరాలకు చెందిన వారిగా గుర్తించారు. ఘటన స్థలాన్ని ఎస్పీ ఉమా మహేశ్వర్ పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందిని ఆదేశించారు.

మరిన్ని వివరాలు మెయిన్....

నష్టాలబాటలో పొగనారు రైతులు

4 లో..

టీడీపీ పాలనలో ఉపాధ్యాయ నియామకాలు

8 లో..

మత్తు వదిలిస్తున్నారు...

- ❑ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై ఉక్కుపాదం
- ❑ నెల రోజుల్లో 1200 కేసులు నమోదు
- ❑ జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లు
- ❑ ఎస్పీ ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : బహిరంగ ప్రదేశాల్లో మద్యం సీసా మూత తీసి పెగ్గు వేసేలోపు పోలీసులు ప్రత్యక్షం అవుతున్నారు.. స్పెషల్ డ్రైవ్‌లు డ్రోన్‌లతో నిఘాతో ఎక్కడ ఉన్నా పట్టుకుని మద్యం మత్తును వదలించేసి కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే మందుబాబులకు బాపట్ల జిల్లా పోలీసులు చెక్ పెట్టేస్తున్నారు. గడిచిన నెలరోజులలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 1200 మందికిపైగా వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. నేరాలు జరగడానికి బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం కూడా ప్రధానమైన కారణమన్నారు. మద్యం మత్తులో సాధారణ ప్రజలకు, మహిళలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ మద్యం మత్తులో చిన్న కారణానికి కూడా తీవ్రమైన నేరాలకు పాల్పడిన ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. గత నెల 13వ తేదీ నుండి ఇప్పటి వరకు కేవలం నెలరోజుల్లోనే 1200 మందికిపైగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకుని, వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. మహిళ భద్రత, నేర మిగతా 2 లో ...

మార్కాపురంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి

కాదన్నారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందులు, డీజిల్, సేద్యపు ఖర్చులు ప్రతిసంవత్సరం పెరుగుతున్నా ఆ దామాషాలో ప్రభుత్వం మద్దతు ధర పెంచడంలేదన్నారు. డా? యం.యస్. స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర క్వింటాకు 10,075 రూపాయలు ఉండాలి. ఐతే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతాంగాన్ని నిరాశ పరుస్తున్నదన్నారు. మార్కెట్లో వ్యాపారులు క్వింటా 5,500 నుండి 6,500 రూపాయలకు మాత్రమే కొంటున్నారు. సీజన్ ప్రారంభంలో సరైన వర్షాలు లేక ప్రస్తుతం పత్తి తీతదశలో అధిక వర్షాలు కురవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పత్తి తడిసిపోయి నష్టపోయే ప్రమాదం ఉన్నది. పైగా పత్తిపై ఆశించే తెగుళ్ళవల్ల గుడ్డిపత్తిగా మారుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ప్రక్క కేంద్ర ప్రభుత్వం అమెరికా నుండి పత్తి దిగుమతి చేసుకొంటూ దిగుమతి సుంకం 11శాతాన్ని రద్దు చేయడంతో పత్తి రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టిందన్నారు. రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలతో పత్తి రైతులు గిట్టుబాటు ధర లభించక సతమతమయ్యే పరిస్థితి ఉన్నదన్నారు. ఈ దశలో పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో సిసిఐ ద్వారా వివిధ జిల్లాల్లో కొనుగోళు కేంద్రాలు తెరిచేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తున్నది. కొనుగోలు కేంద్రాల్లో క్వింటా 10 వేల రూపాయల వంతున కొనుగోళ్ళు ప్రారంభించాలని కోనుగోళ్ళ పక్రియలో ఎదురయ్యే నిబంధనలను సడలించాలని వారు కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాకు 3000 రూపాయల బోనస్ ప్రకటించి స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్రంలోని పత్తి రైతులకు క్వింటాకు 10 వేల రూపాయలు అందించేందుకు కృషి చేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మన్నె సాంబశివరావు పాల్గొన్నారు.

మత్తు వదిలిస్తున్నారు...

నియంత్రణే ప్రధాన లక్ష్యంగా బహిరంగ ప్రదేశాల్లో నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం బీచ్, సూర్యలంక తదితర సముద్రతీర ప్రాంతాలకు శని, ఆదివారాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో విహారయాత్రలకు వస్తుంటారన్నారు. చుట్టు పక్కల జిల్లాలు, తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చే యాత్రికులు కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడిపేందుకు, ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా ఉండేందుకు తీరప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలపై డ్రోన్‌ల ద్వారా నిఘా ఉంచి, మద్యం సేవించే వారిని గుర్తించి అదుపులోకి తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలకు భద్రతాపరంగా మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్న, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న సమాచారం తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. అప్పుడే నేరాలను సమర్థవంతంగా అరికట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా హజరత్ మహబూబ్ సుభాని గంధ మహోత్సవం

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణంలోని సిఎస్ రోడ్డులో దర్గా వద్ద శ్రీ శ్రీ శ్రీ హజరత్ మహబూబ్ సుభాని 49వ గంధ మహోత్సవం వేడుకలు ఆదివారం రాత్రి వైభవముగా నిర్వహించారు.కులమతాలకు అతీతంగా భక్తులు తరలివచ్చి తమ ముక్కుబడులను తీర్చుకున్నారు. దర్గా కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దర్గా కమిటీ ఏర్పాట్లు చేసింది. సిఐ ఎం భీమా నాయక్ ఆధ్వర్యంలో పామూరు ఎస్ఐ టి కిషోర్ బాబు, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలుపోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం 3600 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి త్రాగునీరు అందించాలని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గిద్దలూరులోని విశ్వ భారతి స్కూలు ప్రాంగణంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వెలుగొండ పూర్తయ్యేనా? త్రాగు సాగు నీటి కష్టాలు తీరేనా? అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి మేధావులు, విద్యావంతులు, రైతులు, రైతు సంఘాల నేతలు, ప్రజా సంఘాల నేతలు హాజరైనారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ప్రసంగిస్తూ బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు పెంచాలని, కేటాయించిన నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు నిధులన్నీ సంక్షేమ పథకాలకు కేటాయిస్తూ సాగునీటి ప్రాజెక్టులకు నిధుల లేమితో మొండి చేయి చూపించడం తగదన్నారు. గత 31 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురై నిర్మాణ దశలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టును ఏడాదిలోగా పూర్తిచేసి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని గ్రామాల ప్రజలకు త్రాగునీరు సాగునీరు అందించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించాలని తెలిపారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ 1970లో ఏర్పడిన ప్రకాశం జిల్లా 50 ఏళ్ల తర్వాత కూడా ఇంకా వెనుకబడి ఉందని, ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లాలో జాబితాలో తక్షణమే చేర్చి ఆదుకోవాలని కోరారు. తొలి అభివృద్ధి నీటితోనే ప్రారంభమవుతుందని, ప్రపంచంలో నాగరికతలన్నీ నీటితోనే అభివృద్ధి చెందిన వైనాన్ని గుర్తు చేశారు. సాగు తాగు నీటితో పాటు ఫ్లోరిన్ సమస్య జిల్లా వాసులను పట్టిపీడిస్తుందని ఈ సమస్యలన్నిటికీ పరిష్కార మార్గం వెలుగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించడమే అని తెలిపారు. ప్రకాశం జిల్లాలో గల తీవ్రమైన సమస్యల్లో నీటి కొరత ప్రధానమైనదని, ఈ ప్రాంతంలో కేవలం 11% వ్యవసాయం మాత్రమే కాలువలపై ఆధారపడి జరుగుతుందని, ప్రభుత్వం వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి జిల్లాలోని పశ్చిమ ప్రాంత అభివృద్ధికి కృషి జరపాలని కోరారు. సామాజిక విశ్లేషకులు టి. ధనుంజయ రెడ్డి ప్రసంగిస్తూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ గత మూడు దశాబ్దాలుగా ఇంకా మొగ్గ దశలోనే ఉందని, అధికారుల తప్పిదాలతో, పాలకుల నిర్లక్ష్యంతో నాడు 11.34 మీటర్ల సొరంగ వ్యాసాన్ని 7 మీటర్లకు కుదించిన కారణంతో మరొక సొరంగ మార్గాన్ని నిర్మించాల్సి వచ్చిందని, దీనికి తోడు వెలుగొండ ప్రాజెక్టును రెండు దశల్లో నిర్మించాలని నిర్ణయించడం కూడా ఈ జాప్యానికి కారణమని పేర్కొన్నారు. నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించి, నాణ్యత ప్రమాణాలతో వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి. స్వరూప రెడ్డి ప్రసంగిస్తూ నీరు మానవకోటికే కాదు చెట్లు చేమలకు పశు సంతతికి జీవనధాత అని ఇది అమూల్యమైన ప్రకృతి వనరు అని జల వనరులను జాగ్రత్తగా వినియోగించాలే తప్ప మానవమాత్రులు ఎవరు నీటిని సృష్టించలేరు అన్నారు. పశ్చిమ ప్రాంతంలో శాశ్విత కరువు నివారణకు వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటే శరణ్యం ఉన్నారు వెలుగొండ ప్రాజెక్ట్ రూపకల్పనలో కృషిచేసిన కె.వి. సుబ్బారెడ్డి పేరును ఈ ప్రాజెక్టు ప్రధాన కాలువకు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. విశ్రాంత తెలుగు ఆచార్యులు సూరం నారాయణరెడ్డి మాట్లాడుతూ సగిలేరు వాగు గిద్దలూరు నుండి ప్రవహిస్తున్నప్పటికీ చుక్క నీరు కూడా స్థానికులకు అందుబాటులో లేకపోవడం బాధాకరమన్నారు. గిద్దలూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి. రవీంద్రనాథ్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణకు వెలిగొండ ప్రాజెక్ట్ ఒక్కటే శరణ్యమని పేర్కొన్నారు. కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే రైతన్న పుట్టెడు కష్టాల్లో ఉన్నాడని, వెలిగొండ పూర్తయితే వ్యవసాయ కూలీల వలస లను నివారించవచ్చన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల కరస్పాండెంట్ జి. రంగస్వామి రెడ్డి, ప్రిన్సిపాల్ బండారు ఆదిలక్ష్మి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి రమణారెడ్డి సిఐటి యు నాయకులు టి. ఆవులయ్య, డాక్టర్ అన్వర్ పాతాళ నాగేశ్వర స్వామి మాజీ చైర్మన్ శివాపురం ఆంజనేయులు గ్రంథాలయ గ్రంథాలయ శాఖ కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి కార్యదర్శి ఫరూక్ జన విజ్ఞాన వేదిక నాయకులు ఎ. విశ్వరూపా చారి, ఎ. అల్లూరయ్య, కె. రాజా, డి.జి బ్రహ్మానంద రెడ్డి వి వెంకటేశ్వర్లు పి.మల్లికార్జున రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా బాధ్యు ల మహబూబ్ పీరా వివిధ ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

సంఘాల్లో సభ్యుల ఐక్యత ముఖ్యం:మల్లికార్జున

విశాలాంధ్ర-త్రిపురాంతకం : సంఘాల్లో సభ్యుల ఐక్యత ముఖ్యం అని ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి దాసరి మల్లికార్జున అన్నారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ ప్రసిడెంట్ కిషోర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి దాసరి మల్లికార్జున పాల్గొన్నారు. ప్రతి ఒక్క సభ్యులు ప్రమాద బీమా కలిగివుండాలని సూచించారు. ప్రమాదం జరిగిన సభ్యులకు మిగిలిన సభ్యులు అండగా నిలవాలన్నారు. ప్రతి నెలా సభ్యత్వ రుసుము చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ఇదే ఐక్యతతో సంఘ సభ్యుల సమస్యలపై పరిస్కారానికి ఎఐటియుసి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వైటి ఆంజనేయులు, ఎలక్ట్రీషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు లాజర్, ఉపాధ్యక్షుడు చిన్ని, కోశాధికారి చారి, సహాయ కార్యదర్శి ఖాదర్ మరికొందరు సభ్యులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ గాంధీకి మాధవప్రసాద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : నూతన పాలకమండలి చైర్మన్ బొర్ర రాధాకృష్ణ గాంధీ ప్రమాణ స్వీకారం సందర్భంగా శనివారం శ్రీ నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ గాంధీ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం శ్రీ నారాయణస్వామి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

నేల రాలుతున్న పూత పిందే

విశాలాంధ్ర-తాడికొండ : అధిక వర్షాలతో పత్తి పంట ఉరకెత్తి పూత, పిందే రాలిపోతున్నాయి. ఏటా మాదిరిగానే ఏడాది కూడా రైతులు అధిక మొత్తంలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఈ ఏడాది 14,830 ఎకరాలలో రైతులు పత్తి సాగు చేస్తున్నారు. గడచిన 20 రోజులుగా మండలంలో తీవ్ర వర్షం పడింది. అధిక వర్షాలతో పత్తి పంట దెబ్బతింది. పంట దిగుబడి గణనీయంగా తగ్గి పోతుందని పెట్టిన పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

శీతలంబ అమ్మవారి ప్రతిష్ఠ వేడుకలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మండల పరిధిలోని కొత్తమల్లాయపాలెం గ్రామంలో శీతలంబ అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామంలోని మహిళలు భక్తులు అమ్మవారికి చీరలు శారీలు పూలు పండ్లు ఫలహాలతో హోమాలు నిర్వహించి వేద పండితులు మంత్రోచ్చారణలతో పున:ప్రతిష్ట చేశారు.

సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం వంటిదని ప్రకాశం జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు అన్నారు. సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఒంగోలులో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుంచి నెల్లూరు బస్టాండ్ మీదుగా చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు మాట్లాడుతూ, సమాచర హక్కు చట్టం అమలులోనికి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ, సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు అడిగిన సమాచారాన్ని అధికారులు అందించాలన్నారు.

ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన సమాచారాన్ని పొందవచ్చునని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం విజయవాడలోని ప్రధాన సమాచార కార్యాలయం వారు వర్చువల్ కూడా విచారణలు నిర్వహిస్తున్నారని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ కళావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి, జిల్లా విద్యా శాఖాధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాస్టర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : అక్టోబర్ 12న అంతర్జాతీయ పాస్టర్ల దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్‌లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ సంఘ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాస్టర్ రెవరెండ్ పులుకూరి అమృతేజ్‌ని చర్చి కమిటీ సభ్యులు సంఘ పెద్దలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చర్చి అధ్యక్షులు దేవరకొండ సామ్యూల్ మాట్లాడుతూ మనుషులను సన్మార్గం నడిపించుటలో పాస్టర్ల పాత్ర ఎంతో కీలకమని ఆయన పాస్టర్లను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో చర్చి ఉపాధ్యక్షులు గుర్రం ఆర్థర్, సంఘ కమిటీ సభ్యులు ఎలకపాటి పోలయ్య, దారి వేముల బాబీ, సంఘ పెద్దలు గండి జైపాల్, జాన్ వినయ్ కుమార్, టీఎస్ జైపాల్, చల్లగాలి నెహెమ్యా, వినుకొండ శ్యాం ప్రకాష్, పెద్ద పోగు విజయకుమార్, దేవరకొండ లాజరస్, గుర్రం శాంబాబు, తర్లపాడు ఎంఈఓ దేవరకొండ సుజాత, మేరీ సలోమి సంఘస్తులు పాల్గొన్నారు.

ఘనంగా సమాచారం చట్టం ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- చీమకుర్తి: సమాచార హక్కు చట్టం 20వ ఆవిర్భావ దినోత్సవం చీమకుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో రాఘవేంద్ర ప్రారంభించారు. రాఘవేంద్ర మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ఏర్పడి 20 వసంతాలు పూర్తయ్యాయని తెలియజేశారు. స్వతంత్రం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరావు, మండల పరిషత్ సిబ్బంది కార్యదర్శులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న వీధి కుక్కలు - పట్టించుకోని అధికారులు

'విశాలాంధ్ర వార్తకు స్పందన'

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండల కేంద్రమైన సిఎస్‌పురం లోని బస్టాండ్ సెంటర్ పరిసరాల్లో ప్రాంతాల్లో కుక్కల గుంపులు గుంపులుగా తిరుగుతూ సైర్య విహారం చేస్తూ ప్రజల్లో తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయని ఈనెల ఏడో తారీఖున విశాలాంధ్రలో వార్త ప్రచురితమైంది. విశాలాంధ్ర వార్తకు స్పందించిన సిఎస్‌పురం పంచాయతీ సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి కుక్కల పట్టే వారినిపిలిపించి ఆదివారం సిఎస్‌పురం బస్టాండ్ సెంటర్ మరియు అన్ని వీధులలో కుక్కలకి మత్తుమందు ఇచ్చి సుమారు 100కు పైగా కుక్కల్ని బంధించారు. కుక్కల కోసం మరో రెండు రోజులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తుంది దీంతో మండల కేంద్రంలోని సిఎస్‌పురం లో కుక్కలు బెడద తొలగిపోయినట్లేనని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజలు "విశాలాంధ్ర" దినపత్రికకు మరియు కుక్కల బెడద నుంచి విముక్తి చేసినందుకు పంచాయతీ ప్రజలు సర్పంచ్ రామ్ పద్మావతికి పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డికి అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తం

ఎస్ఐ సంపత్ కుమార్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : సైబర్ నేరగాళ్లు రోజుకో రకంగా మోసాలకు పాల్పడుతున్నారని వాటి పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ అనే కొత్త స్కామ్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. పొరపాటున మీ ఆధార్ వివరాలు తెలియని వ్యక్తులకు చెప్పారంటే మోసపోతారని అన్నారు. ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలతో ఎక్కడ నుండి అయిన మీ ఖాతాలో ఉన్న నగదు లాగేసుకుంటారని అన్నా రు.ఈ మధ్య కాలంలో ఈటువంటి సైబర్ నేరాలు అనేక చోట్ల ఎక్కువగా జరుగుతున్నాయని ,సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి తెలిపారు.

ఇలాంటి స్కామ్ లకు గురి కాకుండా ఉండాలంటే : యుఐడిఏఐ లేదా మా ఆధార్ యాప్ ద్వారా లాక్ ఆప్షన్ ఉపయోగించుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ వేసే వ్యక్తుల దగ్గర జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ బ్యాంక్ ఖాతా రెగ్యులర్‌గా ఎప్పటికప్పుడు చూసుకోవాలని తెలిపారు. ఎవరైనా మీ ఆధార్ నెంబర్ లింక్ చేయాలని, లేదంటే మీ బ్యాంక్ ఖాతా బ్లాక్ అవుతుందని చెప్పే మాటలు నమ్మకూడదని అన్నారు. ఇటువంటి వాటిపై ప్రజలు అవగాహనా పెంచుకోవాలన్నారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు ఆదివారం పరిశీలించారు. ముందుగా గాంధీ పార్క్ నందు రూ. 50 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ మరియు ఇతర అభివృద్ధి పనులు పరిశీలించారు. తదుపరి కొత్త మార్కెట్ నందు చేపట్టిన రోడ్డు వస్తరణ పనులు,గుంటూరు రోడ్డు కిమ్స్ ఫ్లైఓవర్ నందు జరుగుతున్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ ల నిర్మాణ పనుల్ని పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులు, కాంట్రాక్ట్ సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం.. అవినీతికి తావులేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని, ప్రజలు మెచ్చేలా పనులు చేసినప్పుడే ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరువస్తుందని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు తెలిపారు. అనుకున్న సమయానికంటే ముందే పూర్తి చేయాలని వారికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు తగినట్టుగా పనులు జరిగేలా చూడాలని, నిర్లక్ష్యం, అవినీతికి చోటులేకుండా సకాలంలో అభివృద్ధిపనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని దామచర్ల అధికారుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓడా చైర్మన్ షేక్ రియాజ్, మేయర్ సుజాత,డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు,కమీషనర్ వెంకటేశ్వరావు,నగర టీడీపీ అధ్యక్షులు బందారు మదన్, టీడీపీ నాయకులు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నడం జరిగింది.

ప్రజా వజ్రాయుధం.. సమాచార హక్కు చట్టం

ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మిరెడ్డి

విశాలాంధ్ర - తర్లుపాడు : ప్రశ్నించే సామర్థ్యాన్ని పౌరుల్లో పెంపొందించి, వారిలో సాధికారతను తీసుకొచ్చే గొప్ప ఉపకరణం సమాచార హక్కు చట్టమని డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మిరెడ్డి అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తర్లుపాడు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ భారీ అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. సమాచార హక్కు - వీడింది చిక్కు అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం - అవినీతిని వెలికి తీసే చట్టం. అత్యంత అద్భుతమైన చట్టం - సమాచార హక్కు చట్టం. సామాన్యుడి చేతిలో వజ్రాయుధం - ఆర్టిఐ బ్రహ్మాస్త్రం.వంటి నినాదాలతో తర్లుపాడు మండల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఈ చట్టం ప్రజల చేతిలో ఒక వజ్రాయుధం వంటిదని తర్లుపాడు మండల ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ ఎస్. లక్ష్మిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తోటపల్లి శ్రీ చరణ్ మాట్లాడుతూ సమాజ హితం కోసం సమాచార ప్రక్రియలో కీలక పాత్ర పోషించే ప్రింట్ మీడియా,విజువల్ మీడియా జర్నలిస్టులకు నిజాలు వెలికి తీయడానికి ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది,గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ రెవెన్యూ సహాయకులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పామూరు : అవసరమైన సమాచారాన్ని రాబట్టుకు కల్పించిన సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక ఆయుధం అని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి సచివాలయం, అంగన్వాడి, ఏఎన్ఎం, రెవెన్యూ, మండల ప్రజా పరిషత్, పంచాయతీ అధికారులు సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య మాట్లాడుతూ బ్రహ్మాస్త్రం లాంటి సమాచార హక్కు చట్టం గురించి ప్రజల కు అవగాహన కలిగించి చైతన్య పరచవలసిన కర్తవ్యం మనందరిపై ఉందన్నారు.

నష్టాలబాటలో పొగనారు రైతులు

ఖర్చు తడిసి మోపెడు

రాబడి శూన్యం

విశాలాంధ్ర-ముండ్లమూరు : గత మూడేళ్లుగా లాభాల బాటలో సాగిన నర్సరీ రైతులు నేడు నష్టాల బాట పట్టిన తల్లఢిల్లీ పోతున్నారు. గత సంవత్సరం ఎకరా పొగ నారు నర్సరీ సాగుకు 4 లక్షల పెట్టుబడి కాగా, ఈ ఏడాది 6 లక్షల వరకు అవుతుందని పొగ నారు యజమానులు తెలుపుతున్నారు. అదేవిధంగా గత సంవత్సరం వెయ్యి పొగ మొక్కలు 800 రూపాయలు అమ్మకాలు జరిగాయని, ఈ ఏడాది వెయ్యి మొక్కలు 300 రూపాయలు అమ్మకాలు జరుగుతున్నాయని, ఇక్కడ మార్కెట్ తక్కువగా ఉండటంతో అతి కష్టం మీద అమ్మకాలు జరుగుతున్నాయి. పొగనారు సైతం ముదిరిపోతుండడంతో పొగనారు నర్సరీ రైతులు ఆందోళన తున్నారు. కొంతమంది రైతులు నర్సరీలలో పొగనారు పెంచిన వారు సైతం డిమాండ్ లేక దున్ని వేస్తున్నారు. రెండు ఎకరాలకు డ్రిప్పు, వైర్లు, పైపులు, ఖర్చు మూడు లక్షలు, విత్తనాలు 10 కేజీలు వెయ్యి రూపాయలు, ఐదువేల మొక్క 1500, నీటి తడులు ఒక లక్ష, మొక్కలు పెంచిన వారికి జీతం ఒక లక్ష యాభై వేలు, వరిగడ్డి 15000, పొగాకు నారు దిబ్బ లో రోజుకు 20 మంది కూలీలు కలుపు తీసినందుకు మూడు లక్షల రూపాయలు, నారు పీకినందుకు ఒక లక్ష, పురుగుమందులు ఒక లక్ష, రెండు ఎకరాల పొగ నారు ది బ్బకు ఖర్చు 11 లక్షల రూపాయలు అవుతుందని యజమాని వరగాని యేసు తెలిపారు.

పొగనారు విక్రయాలు లేక నష్టాలు

-వరగాని యేసు,పొగాకు పెంపకం దారుడు,పసుపుగల్లు

గత సంవత్సరం పొగ నారు వెయ్యి ముక్కలు 800 రూపాయల వరకు అమ్మగా, ఈ ఏడాది నేడు వెయ్యి ముక్కలు 300 రూపాయల వరకు కూడా అమ్మకాలు జరగడం లేదు. మార్కెట్ లేకపోవడం తీవ్ర నష్టాలకు గురువుతున్నాయి.

పొగనారుకు డిమాండ్ లేదు

-పసలపూడి పోశయ్య,నర్సరీ పెంపకందారుడు, పసుపుగల్లు

గత పదేళ్లుగా పొగాకు నర్సరీ పెంపకానికి కూలికి వస్తుంటాను. గతంలో వర్షం పడి సీజన్ సమయంలో పొగనారు కోసం రైతులు అధిక సంఖ్యలో వచ్చేవారు. నేడు డిమాండు లేక పోవడంతో పొగనారు దిబ్బలను కొన్నిచోట్ల దున్నివేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- చెట్లను బ్రతికిద్దాం.. మానవాళిని బతికిస్తాయి
- భవిష్యత్తు తరాల మనుగడకు చెట్లే ప్రాణం
- ప్రతి పౌరుడు మొక్కను నాటాలి
- మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు

గుంటక సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - తర్లుపాడు : నేడు విపరీతంగా పెరిగిపోతున్న కాలుష్యం వలన మానవాళి మనుగడకు ప్రమాదం ఏర్పడిందని, ఈ ప్రమాదం నుండి మానవాళిని రక్షించే ఏకైక మార్గం పచ్చని చెట్లను రక్షించడం,పెంచడం మాత్రమేనని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి అన్నారు.పచ్చని చెట్లను పెంచడం ద్వారా అవి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తాయని అన్నారు.తర్లుపాడు మండలం మీర్జపేట గ్రామ పంచాయతీలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మీర్జపేటలోని మండల పరిషత్ పాఠశాల,గ్రామ సచివాలయ ప్రాంగణాలతో పాటు,రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. అనంతరం, గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రజలతో సమావేశమై, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను,పర్యావరణానికి వాటిల్లే నష్టాన్ని వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి వ్యక్తి తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటితే ఊరికి మేలు చేసిన వారవుతారని ఆయన పిలుపునిచ్చారు.ఆదివారం తన జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సంస్థ కార్యదర్శి అన్నా రాము మాట్లాడుతూ చెట్టు తన జీవితకాలమంతా ఫలాలు,కలప,ఆక్సిజన్ అందిస్తూ మానవాళికి ఆర్థిక పరిపుష్టిని చేకూరుస్తుందని అన్నారు.గ్రామ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు మాట్లాడుతూ నాటిన మొక్కల సంరక్షణ బాధ్యతను ప్రతి వ్యక్తి తీసుకున్నప్పుడే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దుర్భశుల పెద్దమీరయ్య,గ్రామ నాయకులు నరసింహులు,వెంకటేశ్వర్లు, తిరుపతయ్య,మానవతా సంస్థ కోశాధికారి తడికమళ్ళ శ్రీనివాసరావు,డైరెక్టర్లు ఎస్వీఎల్ గుంటక చెన్నారెడ్డి,ఆర్కెజి,కశెట్టి జగన్ బాబు,గంగిశెట్టి కిరణ్,నారాయణ వెంకటేశ్వర్లు,గుంటక వనజాక్షి, కె మల్లేశ్వరి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్టీఐ చట్టం ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- కురిచేడు : ఆర్‌టిఐ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కురిచేడులో ర్యాలీ ఆదివారం నిర్వహించారు. మొదటగా మండల తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఎంపీడీవో కార్యాలయం నుండి ర్యాలీని ప్రధాన కూడలి వరకు ఆదివారం నిర్వహించారు అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశంలో నందు సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఎంపీడీవో పి సత్యప్రసాద్ మాట్లాడుతూ సమాచారాకు చట్టం ప్రజల చేతులు బ్రహ్మాస్త్రమని, సమాచార హక్కు చట్టం 2025 సంవత్సరంలో అమల్లోకి వచ్చి నేటికీ 20 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సమాచారాన్ని ఈ హక్కు చట్టం ద్వారా అధికారుల నుండి రాబట్టు కోవచ్చని, ఈ చట్టం ప్రజల హక్కుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని వెలిగండ్ల రేషన్ డీలర్ ఆకుల రాజ్ కుమార్ కార్డు లబ్ధిదారులకు నూతన స్మార్ట్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న కార్డులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఈ స్మార్ట్ కార్డుల వల్ల కార్డుదారులకు అత్యంత సులభధారంగా రేషన్ అందించేందుకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.

వివాహ వేడుకల్లో క్రిష్ణ కిశోర్

విశాలాంధ్ర-కోమరోలు : తాటిచెర్ల పంచాయతీ ముత్రాసు పల్లె గ్రామంలో గుమ్ముల్ల వెంకటయ్య మతి లక్ష్మీదేవికుమారుని వివాహానికి టీడీపీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి హాజరై వధూవరులు వెంకటేశ్వర్లు, లక్ష్మీలను ఆశీర్వదించారు. కోమరోలు మండల పార్టీ అధ్యక్షు డు బొనేని వెంకటేశ్వర్లు, రామ్మోహన్, నాగార్జున, నారాయణ, రవిలు పాల్గొన్నారు.

నేడు నకిలీ మద్యంకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ ఆందోళన

విశాలాంధ్ర - కనిగిరి : రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ ఓ కుటీర పరిశ్రమలా మారిందని ఆరోపిస్తూ దీనికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కనిగిరిలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నేతృత్వంలో జరుగుతోందని పార్టీ నేతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీకి చెందిన అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా టీం సభ్యులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వైసీపీ నేతలు పిలుపునిచ్చారు.

తెలుగు పెరల్స్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు

విశాలాంధ్ర-సిఎస్ పురం : హైదరాబాద్ తెలుగు పెరల్స్ మర్చంట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఎబోడ్ హోటల్, లక్డికాపూల్, హైదరాబాద్‌లో జరిగాయి .పోలింగ్ ఆఫీసర్స్ కదిరి పార్థసారథి, సుంకరి వెంకటాద్రి కె పి నాయుడు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కె వి ప్రకాష్‌రావు, జనరల్ సెక్రెటరీగా ఎస్ అంజనాద్రి, కోశాధికారిగా శ్రీనివాస్ నాయుడు, ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

గార్లదిన్నెలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గార్లదిన్నె గ్రామంలో కొత్తగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జవాజి భాష ప్రతి నాయుడు వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వీరనారాయణ టిడిపి నాయకులు జవ్వాజి కాశి రావు శివారెడ్డి పిచ్చయ్య కార్డు లబ్ధిదారులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-చీరాల : వైకుంఠపురంలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆధ్యాత్మిక సాధనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గత నెల 20న వివిధ సామాజిక సమస్యలు- పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించిన చీరాల నియోజకవర్గ స్థాయి వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.పందిళ్ళపల్లి హైస్కూల్‌కు చెందిన పిట్టు పూజిత, మేడక చాతుర్య (ఇంగ్లీష్ మీడియం) వ్యాసరచన పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరికి విజయవాడ రామకృష్ణ మఠం స్వామీజీ శ్రీ శితికంఠానందజీ మహారాజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.వేటపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థి బొడ్డు సంకేత్ కుమార్, గతంలో వక్తృత్వ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన ఈ కార్యక్రమంలో మరోసారి "శ్రీ స్వామి వివేకానంద చికాగో ఉపన్యాసం"ను యథాతథంగా హావభావాలతో స్వామీజీ సమక్షంలో ప్రదర్శించి రూ. 500 నగదు బహుమతి అందుకున్నారు.ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, దేవరకొండ సరోజిని, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

కాలుష్య నివారణకు కంచె ఏర్పాటు

విశాలాంధ్ర-పర్చూరు : మండలంలోని నాగులపాలెం చెరువు కట్ట మీద ఫెన్సింగ్‌ను రూ. 3 లక్షల ఖర్చుతో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్సిసి నాగులపాలెం వారు నిర్మించినటువంటి ఫెన్సింగ్‌ను ఆదివారం ప్రారంభించారు. చెరువులోకి గేదెలు వెళ్లకుండా నీటి కాలుష్య నివారణకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని రోటరీ అధ్యక్షులు తోకల కృష్ణ మోహన్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, తేళ్ల రమేష్ చంద్ర, కొల్లా నరేంద్ర కుమార్, కొల్లా సుబ్బారావు, కొల్లా కొండల రాయుడు, పోలిశెట్టి చంద్రశేఖర రావు మరియు ఆర్ సి సి ప్రెసిడెంట్ రాఘవయ్య, చాగంటి నాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాస రావు, అడ్డగడ చిన్న నాగేశ్వరరావు, కొలసాని శ్రీనివాసరావు, అడ్డగడ్డ రఘుబాబు, మందూరి కృష్ణ, చాగంటి రామారావు, కొల్లా సురేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

విశాలాంధ్ర-సంతమాగులూరు: విజ్ఞానం పెంపొందించేందుకు గ్రంథాలయాలు దోహదపడతాయని గ్రంథ పాలకుడు బాదం విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. ఆదివారం సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. గ్రంథపాలకుడు అధ్యక్షతన బాలబాలికలకు కావాల్సిన పుస్తకాలు, వివిధ రకాల ఆట వస్తువులు అందుబాటులో ఉంచారు. విద్యార్థులు లైబ్రరీలోని జనరల్ నాలెడ్జ్, చందమామ కథలు, ఆధ్యాత్మిక విషయాలకు సంబంధించిన పుస్తకాలను పఠనం చేశారు. లైబ్రరీకి పిల్లలను తప్పనిసరిగా పంపించాలని తల్లిదండ్రులను ఆయన కోరారు.

నేడు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసనకు పిలుపు

విశాలాంధ్ర-సంతమాగులూరు : వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టిన నిరసనలను జయప్రదం చేయాలని వైసీపీ సంతమాగులూరు మండలం కన్వీనర్ ఊట్ల నాగేశ్వరరావు ఆదివారం పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 10గంటలకు అద్దంకి పట్టణం, బంగ్లా రోడ్డులోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి నిరసన ర్యాలీ ప్రారంభమవుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం కనుసన్నల్లో రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ మద్యాన్ని కుటీర పరిశ్రమలా తయారు చేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్న దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. సంతమాగులూరు మండల వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు భారీగా తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నూతన దంపతులకు గొట్టిపాటి ఆశీస్సులు

విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి పట్టణానికి చెందిన మాజీ పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ సంధిరెడ్డి రమేష్ భారతిల కుమారుడు సుధీర్ నాయుడు హరి చందన వివాహం బుధ వారం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం రమేష్ నివాసానికి వెళ్లి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు చెప్పి ఆశీర్వదించారు.

ముగిసిన సెపక్తక్రా జూనియర్ పోటీలు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాలలోని డిఎస్ఎ స్టేడియం నందు నిర్వహిస్తున్న 29వ రాష్ట్రస్థాయి సెపక్తక్రా జూనియర్ బాలబాలికల పోటీలు ముగిశాయి. ఈ క్రీడా పోటీలలో రాష్ట్రం లోని 17 జిల్లాల బాల బాలికలు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రేమ హార్ట్ ఆసుపత్రి ఎండి, బాపట్ల జిల్లా సెపక్తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఇస్తర్ల బాబు రావు, వైస్ ప్రెసిడెంట్ ఇస్తర్ల సుభాషిణి, నరసరావుపేట ఎం ఎం కాలేజ్ చైర్మన్ బి పరంజ్యోతి, తెదేపా నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, జి శ్రీనివాసులు, తుమ్మ శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి సురేంద్ర పాల్గొన్నారు. విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. విజేతల్లో బాలికల మొదటి స్థానం కృష్ణ, రెండవ స్థానం ప్రకాశం, మూడో స్థానం ఈస్ట్ గోదావరి, నెల్లూరు జిల్లాలు, బాలుర విభాగంలో మొదటి స్థానం కృష్ణ, రెండవ స్థానం ప్రకాశం, మూడో స్థానం అనంతపురం ఈస్ట్ గోదావరి జిల్లాలు నిలిచాయి.

శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా చల్లా రామారావు స్వామి

విశాలాంధ్ర - వేటపాలెం : శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా చల్లా రామారావు స్వామి నియమితులయ్యారు. 2026 ఫిబ్రవరి 26న శ్రీశైలంలో పీఠాధిపతి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ వివరాలను పీఠం ప్రధాన కార్యదర్శి అంబాబత్తుల అండకొండ రాముడు ఆదివారం సాయంత్రం వేటపాలెం మండలంలోని రావూరిపేట శివాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.పీఠం ఉత్తరాధికారిగా కారుపర్తి తేజేశ్వరశర్మ స్వామి నియమితులయ్యారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చల్లా రామారావు స్వామి "శ్రీశైల గాయత్రి పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతం" అని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఠం కోశాధికారి మెగా వెంకటేష్, ట్రస్ట్ సభ్యులు చల్లా లక్ష్మణరావు, మహాదేవమూర్తి, బాల శంకరరావు, తారక బ్రహ్మం, సజ్జ విశ్వనాథ్, వీరరాఘవ, ప్రొఫెసర్ గౌరా భక్తుని రవిబాబు, రాహుల్ జి, బండ్ల బాబు, బట్ట మోహన్‌రావు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలో అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసు పత్రులలో ఆపరేషన్లు చేయిం చుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసు కున్న లబ్ధిదారులకు 60 మందికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.

బిషప్ డాక్టర్ రెబ్బా ఇమ్మానియేలుకు సత్కారం

విశాలాంధ్ర-రేపల్లె: క్రీస్తును నమ్మి దైవసేవకులుగా అనేక ప్రాంతాలు, కుల మతాలకు అతీతంగా క్రీస్తు బోధనలను అందిస్తూ ప్రతి ఒక్కరిని సత్య మార్గం వైపు నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న బిషప్ డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బా సేవలు అభినందనీయమని తెలుగుదేశం పార్టీ నాయ కులు మాజీ కౌన్సిలర్ పంతగాని చార్లెస్ ప్రేమలత అన్నారు. స్థానిక ఐఆర్ఎఫ్ చర్చిలో సేవకుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఐ ఆర్ ఈ ఎఫ్ చర్చి ప్రధాన దైవ సేవకులు విద్యాసంస్థల అధినేత బిషప్ డాక్టర్ రెబ్బా ఇమ్మానియేల్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు పంతగాని చార్లెస్ మాజీ కౌన్సిలర్ ప్రేమలత దంపతులు, కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇమ్మానుయేల్ రెబ్బా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు అడుగుజాడల్లో నడుస్తూ అసూయ, ఆగ్రహం, కోపం, ఈర్ష్య ద్వేషాలను విడనాడి దేవుని రాజ్యానికి వారసులుగా వెళ్లే లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు.

పర్చూరు మాజీ సర్పంచ్ సరోజిని మృతి

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మాజీ సర్పంచ్ యద్దనపూడి సరోజినీ (65) అనారోగ్యంతో మృతి చెందారు. సరోజినీ కుమారుడు హరి ప్రసాద్ వైసీపీ బీసీ నాయకుడు. రాష్ట్ర సాంస్కృతి సాహిత్య అకాడమీ మాజీ డైరెక్టర్‌గా గత ప్రభుత్వ హయాములో విధులు నిర్వహించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని సానుభూతి వ్యక్తం చేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీకి తీరని లోటని పర్చూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

ఉచిత దంత వైద్యశిబిరానికి స్పందన

విశాలాంధ్ర - కర్లపాలెం : పేరలి గ్రామంలో ఉచిత మెగా డెంటల్ క్యాంపు పేరలి తులసి నరసయ్య ట్రస్ట్ అధినేత డాక్టర్ బాలకృష్ణ మూర్తి సహకారంతో జరిగింది. ఈ వైద్యశిబిరంలో వైద్యులు హనుమంతరావు నాయుడు పాల్గొని రోగులకి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ ఏపూరి భూపతిరావు, చింతాయ పాలెం పిఏసిఎస్ చైర్మన్ మద్దిబోయిన బుల్లియ్య, దర్శి శ్రీనివాసరావు, మల్లికార్జున రావు, సుభాని,కనకాల సుభాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలి



విశాలాంధ్ర-నిజాంపట్నం : గత ప్రభుత్వ హయాంలో బీసీ వర్గాలపై నమోదైన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని బీసీ సంక్షేమ సంఘం యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు సంయుక్తంగా కోరారు. ఈ మేరకు ఆదివారం రేపల్లెలో డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాల ంలో రాజకీయ కక్షలతో బీసీ వర్గాలపై అన్యాయంగా అక్రమ కేసులు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో బీసీ వర్గాల నాయకులు అనవసర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ కేసులను సమగ్రంగా పరిశీలించి అక్రమంగా నమోదైన కేసులను తక్షణమే ఎత్తివేయా లని విజ్ఞప్తి చేశారు. అలాగే బీసీలపై దాడులు జరగకుండా బీసీ రక్షణ చట్టంను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై త్వరలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు వినతి పత్రాలు సమర్పిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షులు నరేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం యువజన తెనాలి టౌన్ అధ్యక్షులు వేముల కృష్ణ, బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకులు నర్రా సునీల్ తదితరులున్నారు.

వైసీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం

విశాలాంధ్ర-చెరుకుపల్లి: వెనుకబడిన వర్గాలకు వైద్య విద్యను దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేపడుతున్నట్లు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. ఆదివారం గుళ్ళ పల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీ నుండి నవంబర్ 22వ తేదీ వరకు రాష్ట్ర నాయకత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల ను ప్రజలకు వివరించేందుకు రచ్చబండ కార్యక్రమం మరియు సంతకాల సేకరణ చేయడం జరుగుతుందన్నారు. 28న నియోజకవర్గ కేంద్రాలలో నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాలలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 23న నియోజకవర్గాల నుండి జిల్లా కేంద్రాలకు ప్రజల సంతకాలు చేసిన పత్రాలను తీసుకువెళ్తామన్నారు. నవంబర్ 24న జిల్లా కేంద్రాల నుండి ఈ సంతకాల ప్రతులను పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించటం జరుగుతుందన్నారు. అనంతరం కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు నియోజకవర్గస్థాయిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు జరుగు తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించి అందరిని సమాయత్తపరిచి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని ఆయన అన్నారు. పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం ఏ ఒక్కరి కోసమో కాదని భావితరాల భవిష్యత్తు కోసం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన ఆవశ్యకత అందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త నువ్వు సైనికుడిలా పనిచేసి నియోజకవర్గాలలో చేసే నిరసన కార్యక్రమం రాజధాని వరకు వినిపించేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యార్లగడ్డ మదనమోహన్, చిత్రాల ఒబేదు, ఇంకొల్లు రామకృష్ణ, దుండి వెంకటరామిరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, కరేటి శేషగిరిరావు, బొర్రా శ్రీనివాసరావు, అనిల్ కుమార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సోలార్ ఎనర్జీ నూతన కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా పుట్టావారిపాలెంలో సన్ లైట్ సోలార్ ఎనర్జీ టెక్నాలజీస్ నూతన కార్యాలయం ఏర్పాటు చేశారు. ఆదివారం సంతమాగులూరు ఏఎంసీ ఛైర్మన్ టి.రమేష్ అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం అతిథులు చేతులు మీదుగా ప్రతినిధులు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌరశక్తి విద్యుత్ పై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా సోలార్ పలకలు ఏర్పాటు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు కూడా అందజేస్తోందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఇంట్లో సౌరశక్తి కాంతులు ఖాయమని చెప్పారు. అంతేకాకుండా మన ప్రాంతంలోనే సోలార్ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషి చేస్తున్నారని వివరించారు. ఈ అవకాశాన్ని సంత మా గులూరు మండల పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సన్ లైట్ ప్రతినిధులు నాగమల్లి శ్రీనివాస్, గురుమూర్తి, బీద వాసు, జి.రామిరెడ్డి మాట్లాడుతూ.. సోలార్ పలకలు ఏర్పాటులో ప్రభుత్వం కూడా రాయితీలు కల్పించినట్లు వివరించారు. వాటిలో 2కేడబ్ల్యూ సామర్థ్యం కోసం వినియోగదారులు రూ.1.60లక్షలు చెల్లించాలి. అందులో రూ.60వేలు ప్రభుత్వ రాయితీ ఇస్తుందన్నారు. దీని వల్ల 240-260 యూనిట్ల వరకు పొల్యూషన్ లేని సౌరశక్తి ఉత్పత్తి అవుతుందన్నారు. అదేవిధంగా 3కేడబ్ల్యూకు రూ.2.20లక్షలకుగాను ప్రభుత్వ రాయితీ రూ.78వేలు వస్తుందని, 360-400 యూనిట్లు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందన్నారు. 5కేడబ్ల్యూ సామర్థ్యానికి రూ.3.10లక్షలకు రూ.78వేల రాయితీ వస్తుందన్నారు. తద్వారా 600-630 యూనిట్లు సౌరశక్తి విద్యుత్ ఉత్పత్తి అవుతుంద న్నారు. తమ ఆఫీసు ద్వారా ఐదేళ్ల వరకు టెక్నికల్ సర్వీసు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు తమ కార్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సంతమాగు లూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుయాదవ్, అడవిపాలెం సర్పంచ్ దిండు హనుమంతరావు, కుందుర్రు సొసైటీ ప్రెసిడెంట్ ఏడుకొండలు, కూటమి నేతలు అట్లా పెద్ద వెంకటరెడ్డి, నారదాసు శీనుబాబు, వాసురెడ్డి, రాంబాబు, నరేంద్ర పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు నియోజకవర్గంలో ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా తీసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్య ంలో యద్దనపూడి జడ్పీ పరిషత్ హై స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఏలూరి చారిటబుల్ ట్రస్ట్ మరియు నోవా అగ్రిటెక్,గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా గుంటూరు శంకర కంటి వైద్యశాల నిపుణులు ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. క్యాంపుకు 505 మంది హాజరు కాగా వారిలో 215 మందిని శస్త్ర చికిత్స కు రిఫర్ చేశారు. శిబిరంలో వందలాది మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్, ఈసీజీ, రక్త పరీక్షలు చేయిం చుకున్నారు. కంటి సమస్యలు ఉన్న వారిని నిపుణులు గుర్తించి, అవసర మైతే శస్త్రచికిత్స కోసం రిఫర్ చేశారు. అర్హులైన వారికి పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించే ఏర్పాట్లు ట్రస్ట్ తరఫున చేసినట్టు ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. పర్చూరు నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందరికీ చేరాలనే సంకల్పంతోనే ఈ శిబిరం చేపట్టా మని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని వారు తెలిపారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ అన్నదాన ఏర్పాట్లు చేసి ఆతిథ్యాన్ని అందించారు. ఈ సందర్భ ంగా వైద్యులు ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని, సమయానుకూలంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యద్దనపూడి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లపునేని రంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు రావిపాటి సీతయ్య, కొరటాల వంశీకృష్ణ , మాట్లాడారు..ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పర్చూరు నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తుందని వారు ప్రశంసించారు. లక్ష మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రతినెల నిరంతరం రాజకీయాలకతీతంగా క్యాంపులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా ప్రజలకు క్యాంపులు నిర్వహిస్తూ ఆరోగ్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధూళిపాల వెంకటస్వామి, నేహేమయ్య రావు, సాంబయ్య, గోరంట్ల సాంబయ్య,వెంకటేశ్వర్లు, కనకరాజు, ఈరప్పనేని వాసు, వంకాయ పాటి సుబ్బారావు, అనిల్, యద్దనపూడి సర్పంచ్ రేణుక బాల కోటేశ్వరరావు గుమ్మడిసుధీర్, నాగరాజు, హరి ప్రసాద్, వీరయ్య, రామారావు, సూరిశెట్టి శ్రీనివాస రావు, షేక్ బాజీ కొండల రాయుడు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ బౌద్ధ దీక్ష వేడుకలను జయప్రదం చేయండి

- బుద్ధిస్ట్ సొసైటీ కార్యదర్శి దోవా రమేష్ రాంజీ

విశాలాంధ్ర - రేపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధ దీక్ష చేపట్టిన అక్టోబర్ 14న భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద నిర్వహించనున్న 70వ దమ్మ దీక్షా దిన వేడుకలకు బుద్ధిస్టులు, అంబేద్కర్, పూలే వాదులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని ది ఆది ఆంధ్ర నవ బుద్దిస్ట్ సొసైటీ కార్యదర్శి న్యాయవాది దోవా రమేష్ రాంజీ పిలుపునిచ్చారు. ఆదివారం రేపల్లె పట్టణంలోని సొసైటీ ప్రధాన కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడుతూ 1956 అక్టోబర్ 14న నాగపూర్ వేదికగా లక్షలాది మంది దళితులు అంబేద్కర్ సార థ్యంలో బౌద్ధాన్ని స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశం లోనే అతి పురాతనమైన భట్టిప్రోలు బౌద్ధస్థూపం వద్ద 70వ దమ్మ దీక్షా దిన వేడు కలను నిర్వహిస్తున్నామన్నారు. వేడుకలకు ప్రముఖ బౌద్ధ రచయితలు బొర్రా గోవర్ధన్, భీమ్రేడ్ కంచర్ల శేష కుమార్, బొనిగల రామారావు, తంగి రాల సోనీ, ఇతర పూలే అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, అతిథులుగా పాల్గొనను న్నారని తెలియజేశారు. కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి కర్రా బాబురావు, సభ్యులు నెరుసు వెంకటరావు నాయుడు, తురిమెళ్ళ శ్యామ్ పాల్గొన్నారు.

ఘనంగా సమాచార హక్కు చట్టం వార్షికోత్సవం

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్రజల చేతిలో పాశు పతాస్త్రం సమాచార హక్కు చట్టం అని వక్తలు అన్నారు. తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. సమాచార హక్కు చట్టం గురించి తెలియ జేస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల విద్యా శాఖాధికారి జి సుబ్బయ్య, ఏపీఎం దేవరాజ్, స్థానిక నాయకుడు ఇడమకంటి శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, గ్రామ కార్యదర్శులు షహనాజ్ బేగం, శేషమ్మ, క్రిష్ణ, డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, మాధవరావు, మస్తాన్, పొదుపు సంఘ సభ్యులు, రిటైర్డు ఉద్యోగులు పాల్గొన్నారు. సమాచార లోపంతో తూ..తూ మంత్రంగా ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు మండల స్థాయి అధికారుల ఇటు ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు సరైన సమాచారం ఇవ్వక పోవటంతో ప్రచార లోపానికి నోచుకుంటు న్నాయని ప్రభుత్వ అభిమానులు అంటున్నారు. కేవలం ఉన్నత స్థాయి అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించాలని వాట్సాప్ గ్రూప్ లలో కోరుతు న్నారు కాబట్టి కార్యక్రమాలు తూ తూ మంత్రంగా నిర్వహించి ఆ ఫోటోలను అప్‌లోడ్ చేస్తున్నారే తప్ప ఎక్కడా కూడ పూర్తిగా ప్రచారానికి నోచు కోవటం లేదు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ సమాచార హక్కు చట్టం ర్యాలీగా పేర్కోనవచ్చు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని పట్టుమని నలుగురు కూడ లేక పోవటంతో క్లాప్ మిత్రలను, కార్యాలయంలో పనిచేసే పనివారిని పిలుచుకుని స్థానిక నాయకులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆ నాయకుడు మరోక నలుగురికి ప్రోగు చేసి వెల్లంపల్లి బస్టాండ్ వద్దకు వెళ్లి అంటూ అక్కడ ఉన్న ప్రజలను, రిటైర్డు ఉద్యోగులను కలుపుకుని కార్యక్రమం మమ అని పించారు. ఇటీవల నిర్వహించిన జీఎస్‌టి అవగాహన కార్యక్రమాలు కూడ ఇవే కోవకు చెందినవిగా ప్రజలు చర్చించుకుంటు న్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించి దేశ నాయకులు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు , శిక్షణ తరగతులు కూడ ఇలాగే జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరియైన సూచనలు చేసి కార్యక్రమాలు చిత్త శుద్దితో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

- పెళ్లయిన సంవత్సరంనకు మృత్యువాత

- బోరు మంటున్న కుటుంబసభ్యులు

విశాలాంధ్ర-తాళ్లూరు:మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన గుమ్మడి సన్నీ (23) అను యువకుడు ఈతకు వెళ్లి మృతిచెందాడు. గ్రామానికి చెందిన వికలాంగుల సంఘ నాయకుడు గుమ్మడి ముత్యాలు సుజాత దంపతులకు ఇరువురు కుమారులు, అందులో గుమ్మడి సన్నీ రెండవ కుమారుడు సన్నీకి వివాహమై సంవత్సరం అయ్యింది. చీమకుర్తి కి చెందిన సమీప బంధువు సుజాతతో వివాహం అయిన తర్వాత శివరామ పురంలో కాపురం ఉంటున్నారు. గతంలో ఒక ప్రైవేట్‌కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఇటీవల ఎసీ మెకానిక్‌గా వెళ్తున్నాడు. ఈ క్రమంలో శనివారం వారి సమీప బంధువు వివాహం కావటంతో బంధువులు అందరూ గ్రామానికి వచ్చారు. వారితో ఆనందంగా గడిపిన సన్నీ ఆదివారం వారి బంధువుల పిల్లలతో కలసి కరువది మేజర్‌కు ఈతకు వెళ్లి చేపల వేట సాగిస్తూ ఉన్నారు. ఇదే కోణంలో డ్రాప్‌కు సమీపంలోకి వెళ్లగానే ఒక్కసారిగా నీటి సుడిలోనికి చిక్కుకొని ఊపిరాడక మృతిచెందాడు. దీంతో అతనితో వెళ్లిన పిల్లలు సమాచారాన్ని బంధువులకు ఇవ్వటంతో వారికి మృతదేహాన్ని ఇంటికి చేర్చారు. పెళ్లి అయి సంవత్సరం కూడ కాక పోవటంతో వారి తల్లిదండ్రుల బాధను ఓదార్చ నలవి కాలేదు. ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సమాచారం హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం రెవిన్యూ, మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర సమాచార హక్కు చట్ట కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధికారులు వివరించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం వద్దనుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణ మోహన్ ఎంపిడిఓ రాజ్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వినియోగించుకొనే హక్కు ప్రతి ఒక్క బారతీయునికి ఉందని ఆయన అన్నారు. సమాచారం హక్కు చట్టం 2005 సంవత్సరం నుండి అమలు చేయడం జరిగింది అన్నారు.సమాచారం కోరిన నిర్ణత సమయంలో దరఖాస్తుదారునికి సమాచార అధికారి సమాచారం అందించాలి అన్నారు. ఎవరైన వ్యక్తిగత సమాచారం కోరితే వారికీ ఆ సమాచారం ఇవ్వావలసిన అవసరం లేదు అన్నారు.దరఖాస్తు తమ శాఖ పరమైన సమాచారం కాకపోతే 5 రోజులు వ్యవది ఉంటుంది అన్నారు. ధరకాస్తూ దారుడు సంతృప్తి చెందకపోతే పై స్థాయి అధికారికి అప్పీలు చేసుకొనే అధికారి దరఖాస్తు దారునికి ఉంటుంది అన్నారు. ప్రతి కార్యాలయంలో సమాచారం హక్కు చటం అధికారుల వివరాలు తెలిపే నోటీసు బోర్డు ఏర్పాటు చేయవలసి ఉంటుంది అని తెలిపారు. దరకాస్తూ దారులు అడిగిన సమాచారం ఇచ్చేందుకు నగదు డిడి, స్టాంప్ రూపంలో రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.తెల్ల రేషన్ కార్డు దారులు ఎటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిరణ్,ఎ ఓ సాంబశివరావు,ఏపీఓ సుజాత,రెవిన్యూ, పంచాయితీ శాఖల అధికారులు, అన్ని గ్రామాల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ బీమా నగదు చెక్కు పంపిణీ

విశాలాంధ్ర-టంగుటూరు : ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాధవ నోసినాకు మండలంలోని తూర్పు నాయుడు క్యాంపు కార్యాలయంలో టీడీపీ కార్యకర్త కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ భీమా క్రింద రూ.5 లక్షల చెక్కును మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, స్వామికి కార్యకర్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీడీపీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ అండగా ఉన్నారన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టీడీపీ కార్యకర్తల కోసం యువనేత లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశారన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా లోకేష్ తానున్నాననే భరోసానిస్తున్నారని అన్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. టీడీపీ కార్యకర్తల నిబద్ధత, త్యాగాలు, సేవల్ని ప్రత్యర్థులు సైతం ప్రశంసించాల్సిందేనని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

చదవడం నాకిష్టం

విశాలాంధ్ర-టంగుటూరు : స్థానిక శాఖా గ్రంధాలయంలో చదవటం నాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలు తీసుకొని విజ్ఞానాన్ని ఆస్వాదించారు. ఈ పఠనం విద్యార్థిని విద్యార్థులకు భవిషత్ విజయానికి పునాది అవుతుందని, కావునా ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

55 మంది పిల్లలకువైద్య పరీక్షలు

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక సచివాలయంలో ఆదివారం కందుకూరు శక్తి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత చిన్నపిల్లలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కె.వి అశోక్ చౌదరి 55 మంది చిన్నారులకు వివిధ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, శేషారెడ్డి, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై నేడు నిరసన

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేడు కూటమి ప్రభుత్వ కల్తీ మద్యాన్ని వ్యతిరేకిస్తూ ఉదయం 10 గంటలకు యర్రగొండపాలెంలో గల పార్టీ కార్యాలయం నుంచి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం మండల వైసీపీ ముఖ్య నాయకులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కన్వీనర్లు, వసీపీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ ఆవరణము వరకు ఆదివారం సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ పుల్లారావు మాట్లాడుతూ సమా చార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. డిటి స్రవంతి, ఆర్‌ఐ శివ, పంచాయతీ కార్యద ర్శులు, టిడిపి సీనియర్ నాయకుడు కర్ణ కోటిరెడ్డి , ఎస్కే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి అభిషేకోత్సవం, మహానివేదన, గోపూజ ఆదివారం అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు స్వామివారికి భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు ఆదివారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో ఉదయము నుంచి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకోత్సవం, గోపూజ, మహా నైవేద్యం అర్చకుల వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భముగా అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ పంచామృతాలతో స్వామివారి మూల విరాట్ మరియు శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను అభిషేకం పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేసి శ్రీ నారాయణ స్వామి దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ వేదమంత్రాలతో గోశాలలో గోపూజ కార్యక్రమం, ఆలయ ఆవరణం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని మహా నైవేద్యంగా స్వామివారికి సమర్పించారు. ఆలయ గర్భగృహం ముందు గంటల నాదం, భక్తుల హారతుల కాంతులతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ అర్చకులు వేదమంత్రాలు గోత్రనామాలతో భక్తులను ఆశీర్వదించి పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముడిమాల నారాయణరెడ్డి, చావా సుబ్బయ్య, ఆలా లక్ష్మయ్య, ఆలయ అర్చకులు, భక్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన తాళ్లూరు మండలం సోమవరప్పాడు పరధిలోని గుంటి గంగా భవాని అమ్మవారికి అదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ప్రకాశరావు, కామేశ్వరశర్మ, బాలరాజు, విజయలక్ష్మిల ఆధ్వర్యంలో అమ్మ వారికి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ కొసనా గురు బ్రహ్మం , ఈఓ వాసు బాబు, ఆర్ ఏ ప్రసాదు భక్తులను కావలసిన సౌకర్యాలను పర్యవేక్షించారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com సోమవారం 13 | అక్టోబరు | 2025

మాదకద్రవ్యాలకు బానిసలవ్వొద్దు

- ఎస్సై మర్రి శివకుమార్

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : చందోలు పోలీస్‌స్టేషన్ పరిధిలోని చందోల్ గ్రామ ప్రజలకు, బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఎస్సై శివకుమార్ మాదకద్రవ్యాల వాడకం పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రజలు ఎవరు కూడా వాటికి బానిసలు కావొద్దని ప్రతి ఒక్కరికి ఎంతో భవిష్యత్తు ఉందని మత్తులో మీ బంగారు జీవితాలను పాడుచేసుకోవద్దని ఎస్ఐ మర్రి శివకుమార్ తెలిపారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎస్సై శివ కుమార్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా మాదక ద్రవ్యాల విక్రయాలకు పాల్పడిన, సేవించిన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎవరిని ఉపేక్షించమని ఎస్ ఐ శివకుమార్ తెలిపారు. కార్యక్రమం లో ఆయన తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన చెన్నకేశవ కళాన్యాస మహోత్సవం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానంలో మూడురోజుల పాటు నిర్వహించిన కళాపకర్షణ కళాన్యాస సంప్రోక్షణ కార్యక్రమాలు శాంతి కళ్యాణంతో ఆదివారం వైభవంగా ముగిశాయి.సీజిఎఫ్ నిధులతో ఆలయంలో గర్భాలయాలు, కల్యాణ మండపం, యాగశాల, వాహనశాల వంటి సుళభ నిర్మాణాల నవీకరణ పనులు జరిగాయి.వైఖానస ఆగమ శాస్త్రాల ప్రకారం 11 మంది వేద పండితులు మూడురోజుల పాటు యజ్ఞ, హెూమ, క్రతవులు నిర్వహించారు.ప్రత్యేకంగా ఉదయం 11:36 నిమిషాలకు స్వామివారి కళ్యాణ మండప శిఖర ప్రతిష్ట ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా దేవస్థానానికి లక్ష 16 వేల రూపాయల విరాళం అందించిన చుక్కపల్లి వెంకట రఘునాథ బాబును తెనాలి వారిని సత్కరించారు.మండల ఎమ్మార్వో ధూళిపూడి వెంకటేశ్వరరావు, స్థానిక పోలీస్ ఎస్ఐ మర్రి శివకుమార్‌లను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గుప్తా సన్మానించారు.భక్తులకు ధర్మకర్తల మండలి అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసారని వారందరికీ అన్నదానం, స్వామివారి దర్శన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో జి.నరసింహమూర్తి ఆదివారం తెలిపారు.

చెయ్యి ఎత్తినా బస్సు ఆపం... ఆర్టీసీ సిబ్బంది నిర్వాకం

విశాలాంధ్ర -తాళ్లూరు: ఆర్టీసీ యాజమాన్య చెయ్యి ఎత్తండి.. బస్సు ఎక్కడి అన్న నినాదంతో ముందుకు వెళుంది. అయితే ఆర్టీసీ సిబ్బంది మాత్రమే ప్రయాణికులు చెయ్యి ఎత్తినా బస్సు ఆపం.. అంటూ వెళ్లిపోతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. తాళ్లూరు-లక్కవరం ఆర్టీసీ బస్సు ఆది వారం 11 గంటల సమయంలో తాళ్లూరు నుండి వెళ్తుండగా మండల కార్యాలయాల కాంప్లెక్స్ వద్ద పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది చెయ్యి ఎత్తినప్పటికి ఆపక పోవటంతో మోటార్ సైకిళ్లపై బస్సు వెనక స్పీడుగా వెళ్లి పలువురు బస్సు ను ఎక్కించి వచ్చారు. దీంతో ఉద్యోగులు ఇలా బస్సు వెనక పడవలసి వస్తే సామాన్యుల పరిస్థితి ఎమిటని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి సిబ్బంది తగిన సూచనలు ఇచ్చి ప్రయాణికులను గమనించి ఎక్కించుకోవాలని సూచించాలని ప్రజలు కోరుతున్నారు.

టీడీపీ పాలనలోనే ఉపాధ్యాయ నియామకాలు

- ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

విశాలాంధ్ర-వేమూరు : తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని మిగిలిన ఏ ప్రభుత్వంలో కూడా ఉపాధ్యాయ నియామకాలు జరిగిన దాఖలాలు లేవని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తెలియజేశారు. ఆదివారం వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా నియమింపబడిన నియోజక వర్గానికి చెందిన 60 మందికి అభినందన సభ నిర్వహించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 మందికి ఉద్యోగ అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన నాటి నుంచే ఉపాధ్యాయ నియామకాలకు డీఎస్సీ ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల పైగా ఉపాధ్యాయులు ఉంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుమారు ఎప్పటి వరకు 1,82,000 పైగా ఉపాధ్యాయ నియమకాలను పూర్తి చేసిందన్నారు. తెలుగుదేశం పార్టీ రాకముందు ఉపాధ్యాయ నియామకాలు సమితులు ,జిల్లా పరిషత్తుల ద్వారా జరిగాయి అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉద్యోగ నియామకాలు పారదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతోనే మెరిట్ ఆధారంగా అవకాశాలు కల్పించేందుకు పరీక్షలు నిర్వహించడం మొదలుపెట్టిందన్నారు. గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలన లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని గుర్తు చేశారు.మొన్న జరిగిన మెగా డీఎస్సీ ని కూడా నిలుపుదల చేయాలని కోర్టులకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి కుట్రలు పన్నారని విమర్శించారు. ఎన్ని అవంతరాలు ఎదురైనప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మెగా డీఎస్సీని నిర్వహించి నియామకాలు పూర్తి చేసినట్లు వివరించారు. నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన మీరందరూ భావిత్తరాల విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా విద్యార్థులను తయారు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, వేమూరు పిఎసిఎస్ అధ్యక్షులు ఊస రాజేష్, డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, మైనేని మురళీకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్, వేమూరు,భట్టిప్రోలు చుండూరు మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, శేషుబాబు, శివారెడ్డి, ఐదు మండలాల ఎంఈఓ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవాలయం ముందు మద్యం దుకాణంపై ఆగ్రహం

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని పెద్దగొల్ల పాలెం శివారులో ఉన్న మద్యం దుకాణాన్ని కర్ల పాలెం గణపవరం రహదారిలోని శ్రీ వీర్లంకమ్మ తల్లి దేవాలయం, కేపీ స్కూల్, చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తారకరామా నగర్ అంగన్వాడి కేంద్రం, చర్చ్ అన్నీ కలిసి ఉన్న ప్రదేశంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గణపవరం, చింతయపాలెం, పేరలి, పెదగొల్లపాలెం, పేరలిపాడు, తుమ్మలపల్లి, నర్రవారి పాలెం, పెద్దపులుగువారి పాలెం గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రధాన రహదారిలో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయటంపై ఎట్టి పరిస్థితుల్లో వ్యతిరేకించి తీరుతామని హెచ్చరిస్తున్నారు. సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

బాణసంచా దుకాణాలను ఎస్సై తనిఖీ

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఎస్సై వెంకట శివకుమార్ పాత ఫైర్ క్రాకర్స్ అమ్మే దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై దుకాణాల్లో భద్రతా ప్రమాణాలు సరియైనవిగా పాటించబడుతున్నాయా అని జాగ్రత్తగా పరిశీలించారు.వ్యాపారుల వద్ద ఫైర్ క్రాకర్స్ నిల్వ, విక్రయ విధానాలు అన్ని నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా అని కూడా పరిశీలించారు.ఎస్సై వెంకట శివకుమార్ మాట్లాడుతూ ఫైర్ క్రాకర్స్ వ్యాపారులు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు.ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక ఆయుధం లాంటిదని పెద్ద దోర్నాల ఎంపీడీవో నాసర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ఎంపీడీవో నాసర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి , స్థానిక ఎంపీడీవో కార్యాలయం మరియు,.అవగాహన ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. సమాచార హక్కు - వీడింది చిక్కు అందరికీ ఆమోదయోగ్యమైన చట్టం - అవినీతిని వెలికి తీసే చట్టం.అత్యంత అద్భుతమైన చట్టం - సమాచార హక్కు చట్టం. సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ,ఆర్టిఐ బ్రహ్మాస్త్రం.వంటి నినాదాలతో కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, రంగయ్య అర్జున్ సింగ్ పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు., తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ యాక్టు వార్షికోత్సవం

విశాలాంధ్ర-నాగులుప్పల పాడు : సమాచార హక్కు చట్టం 2005 అక్టోబర్ 12 నుండి అమలలోకి వచ్చి నేటికీ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అలాగే మండల రెవిన్యూ కార్యాల యం వద్ద వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో తేళ్ల. రవి కుమార్ పాల్గొన్న మాట్లాడుతూ సామాన్యునికి బలమైన ఆయుధం సమాచార హక్కు చట్టం, అవినీతి రహిత పాలనకు, ప్రభుత్వ పాలన లో పారదర్శకతకు, జవాబిదారితనానికి అవకాశం కల్పించినదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ యు.ఎమ్. డి మూర్తి, ఏపిఓ దేవరపల్లి. రవిబాబు, ఉమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.